క్లుప్తంగా

సామాన్యుల స్నేహితుడు పద్మారావు



ఘంటసాల: సామాన్యులకు స్నేహితునిగా, చట్ట పరిరక్షకునిగా హెడ్ కానిస్టేబుల్ సీహెచ్ పద్మారావు నిలిచారని పలువురు వక్తలు తెలిపారు. ఘంటసాల పోలీస్ స్టేషన్‌లో హెడ్‌కానిస్టేబుల్ పనిచేస్తున్న సీహెచ్ పద్మారావు బదిలీపై ఉయ్యూరు పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు. ఘంటసాల పెద్దగూడెం గ్రామస్తుల ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం పద్మారావును శాలువా, మెమెంటో, గజమాలతో సన్మానించారు. పెద్దగూడెం గ్రామ పెద్దలు దిరిశం పిచ్చేశ్వరరావు, నందేటి శ్రీనివాసరావు, కొండపల్లి దిలీప్, కొండపల్లి సందీప్, శీలం కార్తీక్, మట్టా రంగ, జువ్వనపూడి శశి, కొడాలి రత్నగిరి, ఊసా గోపి, గ్రామస్తులు పాల్గొన్నారు.

మందకృష్ణ చిత్రపటానికి క్షీరాభిషేకం

మచిలీపట్నంటౌన్: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగకు కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డుతో సత్కరించటం పట్ల ఆ సంఘ మచిలీపట్నంశాఖ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మందకృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం నిర్విరామంగా పోరాడుతున్న మందకృష్ణ పోరాట పటిమను కనబరిచి మాదిగల్లో ఆత్మగౌరవాన్ని నింపారన్నారు. ఆయన పోరాటానికి గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డుతో గుర్తించటం అభినందనీయమని చెప్పారు. ఎమ్మార్పీఎస్ నాయకులు బీడెల్లి మరియకుమార్, గంధ్రపు శీనయ్య మాస్టార్, కొడాలి యోహాను, కొల్లూరి లలితరాజు, అద్దెపల్లి నిరంజనరావు, మట్టా జయప్రకాష్, గణేష్, బూర విజయ్, బాబి తదితరులు పాల్గొన్నారు.

టాక్సీ డ్రైవర్‌కు సత్కారం

కోడూరు: విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో బాలుడి కిడ్నాప్ కేసు ఛేదించి నిందితురాలిని పట్టించేందుకు పోలీసులకు సహకరించిన కోడూరు టాక్సీ డ్రైవర్ యాదవరెడ్డి కూచలరావును ప్రజాప్రతినిధులు, రాజకీయ నేతలు సన్మానించారు. రెండేళ్ల బాలుడిని 17 సంవత్సరాల బాలిక కిడ్నాప్ చేసి కోడూరు డ్రైనేజీలో పడేసిన సంగతి విదితమే. ఈ కేసు ఛేదనలో అర్ధరాత్రి నుంచి వేకువజాము వరకు కూచలరావు పోలీసులకు సహకరిస్తూ నిందితురాలిని పట్టించేందుకు కీలక పాత్ర పోషించాడు. దీంతో ఆదివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో కూచలరావును జెడ్పీటీసీ సత్యనారాయణ, ఎంపీపీ కొండవీటి వెంకటకుమారి సమక్షంలో నేతలు శాలువాలు, పూలమాలతో సత్కరించారు. ఎంపీటీసీ బడే గంగాధరరావు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పరిశె మాధవరావు, జిల్లా రైతు విభాగం కార్యదర్శి కొండవీటి వీరవెంకటనారాయణరావు, గ్రామ ఉపసర్పంచి ఇంకొల్లు మురళీకృష్ణ పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి హాకీ పోటీలకు గూడూరు బాలికలు



గూడూరు: రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ హాకీ పోటీల్లో ఎంపికైన బాలికలు సత్తా చాటాలని జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి.పుష్పలత ఆకాంక్షించారు. సోమవారం నుంచి అనంతపురం జిల్లాలో జరగనున్న రాష్ట్ర స్థాయి సబ్‌జూనియర్ పోటీలకు గూడూరు హైస్కూలు నుంచి కనగాల ఇంద్రజ, రాసంశెట్టి లలిత, జల్లూరి వనజశ్రీ లక్ష్మి, పుర్మా లిల్లీ గ్రేస్, తరకటూరు హైస్కూలు విద్యార్థిని మాదాసు యజ్ఞశ్రీ, కృష్ణా జిల్లా జట్టుకు ఎంపికయ్యారు. ఈ నేపథ్యంలో గూడూరు హైస్కూలు పీడీ మత్తి అరుణ ఆధ్వర్యంలో అనంతపురం బయలు దేరిన క్రీడాకారులను అభినందించారు.

ఖోఖోలో విజయభేరి

భావదేవరపల్లి(నాగాయలంక): తలగడదీవి హైస్కూలు గ్రౌండ్స్‌లో కృష్ణా జిల్లా 84వ వార్షిక సెకండరీ స్కూల్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన అవనిగడ్డ సబ్‌జోన్ బాలుర ఆటల పోటీల్లో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలల ఖోఖో జట్టు విజయభేరి మోగించిందిందని పాఠశాల హెచ్‌ఎం ఆకుల జ్యోతిర్మయి ఆదివారం తెలిపారు. గెలుపొందిన బాలలను, తర్ఫీదు ఇచ్చిన పీఈటీ టి.ఎస్.రత్నకుమారిని గ్రామ సర్పంచ్ మండలి ఉదయభాస్కర్, ఎస్ఎంసి చైర్మన్ లక్ష్మీతిరుపతమ్మ అభినందించారు.

దుకాణం దగ్ధం

బంటుమిల్లి:మండల పరిధిలోని జానకిరామపురం గ్రామంలో శనివారం అర్ధరాత్రి విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ కారణంగా జరిగిన అగ్ని ప్రమాదంలో ఓ దుకాణం అగ్నికి ఆహుతైపోయింది. స్థానికులు సమాచారం మేరకు పెరుమాళ్ల ఆంజనేయులు కుమారుడు రాజాకు చెందిన తినుబండారాల దుకాణం ఈ ఘటనలో పూర్తిగా దగ్ధమైపోయింది. ఈ ప్రమాదంలో దాదాపు రెండు లక్షలకు పైగా నష్టం ఉంటుందని బాధితులు చెప్పారు.

త్రివర్ణ పతాకం రెపరెపలు



చేనేత వస్త్ర ప్రదర్శన స్టాల్‌లో రాట్నం వడుకుతున్న కలెక్టర్ బాలాజీ చిత్రంలో ఎస్పీ గంగాధరరావు, అంగన్‌వాడీ స్టాల్‌లో చిన్నారులతో కలెక్టర్, ఎస్పీ





నోబుల్ కళాశాలలో జాతీయ జెండా ఎగురవేసిన జీజీహెచ్ సూపరింటెండెంట్ ఆశాలత, చిత్రంలో ప్రిన్సిపల్ ఎర్నెస్టు



కృష్ణా విశ్వవిద్యాలయంలో జాతీయజెండాను ఎగురవేసి గౌరవవందనం చేస్తున్న వీసీ శ్రీనివాసరావు

మచిలీపట్నంటౌన్: గణతంత్ర దినోత్సవాన్ని ఆదివారం నగరంలో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, ప్రైవేటు సంస్థల వద్ద జాతీయ జెండాలను ఎగురవేసి గౌరవ వందనం చేశారు. విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. నగరంలోని కోనేరుసెంటర్, నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద కమిషనర్ సీహెచ్‌వీవీఎస్ బాపిరాజు జాతీయజెండాను ఎగురవేశారు. జిల్లా ప్రభుత్వాసుపత్రి, ప్రభుత్వ మెడికల్ కళాశాల, నోబుల్ కళాశాలల్లో ఆసుపత్రి సూపరింటెండెంట్ డి.ఆషాలత జాతీయజెండాను ఎగురవేశారు. ఆసుపత్రి ఆవరణలో పూలమొక్కలు నాటారు. ఈ కార్యక్రమాల్లో ఆసుపత్రి డెప్యూటీ సూపరింటెండెంట్లు శ్రీనివాస్, నాయక్, ఆర్‌ఎంవో నిరంజన్‌కుమార్, ఆసుపత్రి కార్యాలయ సూపరింటెండెంట్ వడ్డి రమేష్, నోబుల్ కళాశాల ప్రిన్సిపల్ ఎస్‌జే ఎర్నెస్టు, ఎల్ఐసీ ఎంప్లాయిస్ కోఆపరేటివ్ బ్యాంక్ మాజీ అధ్యక్షుడు వేము కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్(బెల్) ఉద్యోగుల ఆధ్వర్యంలో నగరంలో భారీ జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహించారు. జిల్లా గ్రంథాలయ సంస్థలో సంస్థ కార్యదర్శి రవికుమార్ జాతీయజెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కేంద్ర గ్రంథాలయం ఉపగ్రంథాలయాధికారి ఎంవీడీటీ నగేష్, కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ విజయకుమార్, జూనియర్ అసిస్టెంట్ రామారావు, సిబ్బంది పాల్గొన్నారు. జీజీహెచ్ ఆవరణలోని డ్రగ్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయం వద్ద డ్రగ్ ఇన్‌స్పెక్టర్ బి.గోపాలకృష్ణ జాతీయ జెండాను ఎగురవేశారు. భాస్కరపురం సెంటర్‌లోని గాంధీజీ విగ్రహం వద్ద మాజీ కౌన్సిలర్ గూడవల్లి నాగరాజు జాతీయ జెండాను ఎగురవేశారు. వైఎస్సార్ సీపీ నాయకులు గాజుల భగవాన్, మహ్మద్ రఫీ, తదితరులు పాల్గొన్నారు. స్థానిక చల్లరాస్తా సెంటర్‌లోని కెమిస్టు అండ్ డ్రగ్గిస్టు అసోసియేషన్ జిల్లా కార్యాలయం వద్ద ఆ సంఘ జిల్లా అధ్యక్షుడు బి.నారాయణభట్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఆ సంఘ మచిలీపట్నం శాఖ అధ్యక్షుడు ఉదయగిరి సురేష్, కార్యదర్శి మాదిరెడ్డి అంజిబాబు, కార్యవర్గ సభ్యులు పీఎల్‌వీ ప్రసాద్, కె.అశోక్‌కుమార్ పాల్గొన్నారు.

పెడన:తహసీల్దారు కార్యాలయంలో ఇన్‌చార్జి తహసీల్దారు కె.అనిల్‌కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఇన్‌చార్జి ఆర్ఐ విజయలక్ష్మి, వీఆర్వోలు, కార్యాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులకు చాకెట్లు పంపిణీ చేశారు. మున్సిపల్ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో కమిషనర్ ఎం. గోపాలరావు జాతీయ జెండా ఆవిష్కరించారు. తొలుత మున్సిపల్ చైర్‌పర్సన్ కటకం నాగకుమారి, సీనియర్ కౌన్సిలర్ కటకం ప్రసాద్, కౌన్సిలర్లు మున్సిపల్ కార్యాలయం సిబ్బంది తదితరులు గాంధీజీ విగ్రహానికి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కౌన్సిలర్లు గరికిముక్కు చంద్రబాబు, పిచ్చిక సతీష్‌బాబు, టీపీవో సుజనాకుమారి, ఏఈ సీతారామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు. బంగ్లాస్కూలులో జరిగిన వేడుకల్లో ఎంఈవో-2 వై.హరనాథ్, విద్యాశాఖ విశ్రాంతి అధికారి మట్టా రాధాకృష్ణమూర్తి, పాఠశాల హెచ్‌ఎం భాగ్యలక్ష్మి, ఎస్‌ఎంసీ చైర్‌పర్సన్ సుధారాణి, వైస్ చైర్మన్ బాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. మాజీ సైనిక ఉద్యోగుల సంక్షేమ సంఘం పెడన శాఖ ఆధ్వర్యంలో స్థానిక 17వ వార్డులోని ఎంపీడీవో కార్యాలయం వద్ద జరిగిన గణతంత్ర వేడుకల్లో సీనియర్ కౌన్సిలర్ కటకం ప్రసాద్ జాతీయ జెండాను మాజీ సైనికులతో కలిసి ఆవిష్కరించారు.

కోడూరు: మండల పరిషత్ కార్యాలయంపై ఈవోపీఆర్డీ నాగదేవతి, తహసీల్దార్ కార్యాలయంపై తహసీల్దార్ శ్రీనునాయక్, ఎమ్మార్సీ వద్ద ఎంఈఓ టి.వి.ఎం.రామదాసు, పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్ఐ చాణిక్య, పాలకాయతిప్ప మెరైన్ పోలీస్‌స్టేషన్ వద్ద సీఐ సురేష్‌రెడ్డి జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. మెరైన్ ఎస్ఐలు పూర్ణమాధురి, ఉజ్వల్ పాల్గొన్నారు. పంచాయతీ కార్యాలయాలు, సచివాలయాల వద్ద కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది త్రివర్ణ పతాకాలను ఎగురవేశారు. పీఏసీఎస్ కార్యాలయాలు, విద్యాసంస్థలు వద్ద గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ కొండవీటి వెంకటకుమారి, జెడ్పీటీసీ యాదవరెడ్డి వెంకటసత్యనారాయణ, సర్పంచులు వెన్నా షైనీ, వెత్రి పావని, కొక్కిలిగడ్డ భీక్షాలు, కొప్పనాతి శేషుబాబు, యలవర్తి నాంచారయ్య, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

నాగాయలంక: గణతంత్ర వేడుకలను మండలంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో గాంధీజీ, అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. తహసీల్దార్ ముప్పిరిశెట్టి హరనాథ్ జాతీయ జెండా ఆవిష్కరించారు. ఎస్ఐ కె.రాజేష్, ఎంపీడీవో జేకే సీతారామ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. నాగాయలంక పరిషత్ కార్యాలయంలో జరిగిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఎంపీడీఓ. పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ రాజేష్ జాతీయ జెండా ఆవిష్కరించారు. మండలంలోని పలు విద్యా సంస్థల్లో గణతంత్ర వేడుకలు ఘనంగా జరిపారు. గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని నాగాయలంక ప్రధాన కూడలిలో జెఎస్‌పి నాయకుడు బండ్రెడ్డి మల్లికార్జునరావు (మల్లి) ఆధ్వర్యంలో జరిగిన జాతీయ జెండా వందనం కార్యక్రమంలో ఆయన ఆర్థిక సౌజన్యంతో వంద మంది పేద మహిళలకు రూ.25 వేలు విలువైన చీరలు పంపిణీ చేశారు.

కృత్తివెన్ను:మండల వ్యాప్తంగా ఆదివారం గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యాసంస్థలతో పాటు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రధాన కూడళ్లలో జాతీయ పతాకాలు ఆవిష్కరించారు. కృత్తివెన్ను మండల పరిషత్ కార్యాలయం వద్ద జరిగిన వేడుకల్లో ఎంపీపీ కూనసాని గరుడప్రసాద్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మైల రత్నకుమారి, ఇన్‌చార్జ్ ఎంపీడీవో వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. తహసీల్దార్ సోమేశ్వరరావు, ఎస్ఐ పైడిబాబు, ఎంఈవోలు త్రిపురసుందరీదేవి, ప్రసాదరావు సచివాలయాల్లో కార్యదర్శులు జాతీయ పతాకాలు ఆవిష్కరించారు.

బంటుమిల్లి: అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యాసంస్థల్లో గణతంత్ర వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్, ఎంపీపీ వెలివెల చినబాబు, జెడ్పీటీసీ మల్లిశెట్టి వెంకటరమణ పలుచోట్ల జరిగిన కార్యక్రమాలలో పాల్గొన్నారు. కొమ్మారెడ్డి పాఠశాలలో చిన్నారుల దేశనాయకులు వేషధారణలు ఆకట్టుకున్నాయి.

ఎ అంటే అల్లూరి.. బి అంటే భగత్‌సింగ్..

కోడూరు: సహజంగా పాఠశాలల్లో విద్యార్థులకు 'ఎ' ఫర్ యాపిల్, 'బి' ఫర్ బాల్ అని చెప్పడం మనకు తెలుసు. కానీ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కోడూరు మండలంలోని ఉల్లిపాలెం ప్రాథమికోన్నత పాఠశాలలో మాత్రం విద్యార్థులకు ఆంగ్ల అక్షరాలకు సరికొత్త రూపం పోశారు. 'ఎ' అంటే అల్లూరి సీతారామరాజు, 'బి' అంటే భగత్‌సింగ్, 'సి' అంటే చంద్రపుల్లారెడ్డి.. ఇలా ఇంగ్లీష్‌లోని 26 అక్షరాలకు మొదటి అక్షరంతో ఉన్న దేశభక్తి నాయుడి చిత్రపటాలను ప్రదర్శించారు. సర్పంచ్ వెత్రి పావని, హెచ్‌ఎం నీరజ, ఎస్ఎంసీ కమిటీ చైర్మన్ ఇమడాబత్తిన వాసు, తదితరులు పాల్గొన్నారు.

గూడూరు: గణతంత్ర వేడుకలు ఆదివారం మండలంలో ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో టి.అనూహ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాతిపతి మహాత్మాగాంధీ, రాజ్యాంగ రచయిత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీపీ సంగా మధుసూదనరావు, జెడ్పీటీసీ సభ్యుడు వేముల సురేష్ రంగబాబు, ఎంపీటీసీ సభ్యులు కోళ్ల లక్ష్మణరావు, పిట్ల రామిరెడ్డి, సర్పంచ్ లింగం సులోచనారాణి, ఈఓపీఆర్డీ బి.రాజేశ్వరి, ఎంఈఓ సుబ్రహ్మణ్య పాల్గొన్నారు. కార్యాలయంలో తహసీల్దారు డి.రాజ్యలక్ష్మి త్రివర్ణ పతాకాలు ఆవిష్కరించారు. తరకటూరు జెడ్పీ హైస్కూల్లో నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ చిన్నం వెంకటరమణమ్మ, ఎంపీటీసీ సభ్యుడు జక్కా ధర్మారాయుడు పాల్గొన్నారు.

అవనిగడ్డ: స్థానిక గాంధీక్షేత్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ జాతీయ జెండా ఎగురవేశారు. భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్, మహాత్మాగాంధీజీ చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో యువనేత సింహాద్రి వికాస్ జాతీయ జెండాని ఎగురవేశారు. తొలుత ఆయన అంబేద్కర్, గాంధీజీ చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. జెడ్పీటీసీ చింతలపూడి లక్ష్మీనారాయణ, ఎంపీపీ తుంగల సుమలీదేవి, పులిగడ్డ సర్పంచ్ దాసరి విజయ్‌కుమార్, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, మండల కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావుతో పాటు పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఘంటసాల: మండల పరిషత్ కార్యాలయం వద్ద మహాత్మా గాంధీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు ఎంపీపీ వేమూరి రజనీ కుమారి, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జాతీయ జెండాను ఎంపీడీవో డి.సుబ్బారావు ఆవిష్కరించి చిన్నారులకు స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్ వేమూరి ప్రవీణ్, ఏవో కేజే శ్రీనివాస్ చంద్, ఎంఈవో 2 ఎండీ మోమిన్, ఉపాధి పథకం కార్యాలయ సీఏ బాలు, సిబ్బంది పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద డెప్యూటీ తహసీల్దార్ జాతీయ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో రీ సర్వే డీటీ పి.శ్రీనివాసరావు, ఆర్ఐ కె.శ్రీనివాస్, ఎస్ఏ చైతన్య లక్ష్మీ, సిబ్బంది పాల్గొన్నారు. ఘంటసాల కేవీకే వద్ద సమన్వయకర్త డాక్టర్ డి.సుధారాణి జాతీయ జెండా ఆవిష్కరించగా శాస్త్రవేత్తలు, సిబ్బంది పాల్గొన్నారు. తెలుగురావుపాలెం సచివాలయం వద్ద సర్పంచ్ రాచూరి ప్రసాద్ బాబు ఆధ్వర్యంలో కార్యదర్శి అశ్విన్ కుమార్ జెండా ఆవిష్కరించగా సిబ్బంది, వార్డు మెంబర్లు పాల్గొన్నారు. ఘంటసాలపాలెం సచివాలయం వద్ద సర్పంచ్ దోనె రజని, తాడేపల్లి పంచాయతీ వద్ద సర్పంచ్ పడమట సీతామహాలక్ష్మీ ఆధ్వర్యంలో ఈవోలు అర్జునరావు జెండా ఆవిష్కరించారు. సర్పంచ్‌తో పాటు దోనె వెంకటేశ్వరరావు, ఉద్యోగులు మహాత్మాగాంధీ, అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మల్లాయిచిట్టూరులో సర్పంచ్ ఆవుల రేవతి ఆధ్వర్యంలో ఈవో శిరీష జెండా ఆవిష్కరించారు.

కోనేరుసెంటర్:దేశ ప్రజలకు రాజ్యాంగమే మహాగ్రంథం అని కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య ఆర్.శ్రీనివాసరావు తెలిపారు. ఆదివారం కృష్ణా విశ్వవిద్యాలయంలో నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో ఆయన జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. రిజిస్ట్రార్ ఆచార్య కె.శోభన్ బాబు, ఆచార్యులు, సహాచార్యులు పాల్గొన్నారు.

మచిలీపట్నంటౌన్: నేటి విద్యార్థులు మాతృభాషైన తెలుగుతో పాటు ప్రపంచ భాషైన ఇంగ్లిషుపై కూడా పట్టు సాధిస్తేనే మనుగడ సాధ్యమవుతుందని హిందూ అనుబంధ విద్యా సంస్థల కార్యదర్శి దైతా గోపాలకృష్ణశాస్త్రి అన్నారు. హిందూ హైస్కూల్స్, ఎలిమెంటరీ స్కూల్స్ ఆధ్వర్యంలో ఆదివారం హిందూ కళాశాలలో వేడుకలు నిర్వహించారు.

మోపిదేవి: గణతంత్ర దినోత్సవం మండలంలో అన్ని గ్రామాల్లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో జె.స్వర్ణభారతి జాతీయ జెండా ఆవిష్కరించారు. ముఖ్యఅతిథిగా ఎంపీపీ రావి దుర్గావాణి పాల్గొని మాట్లాడారు. జెడ్పీటీసీ సభ్యుడు మెడబలిమి మల్లికార్జునరావు, నాగాయితిప్పలో సర్పంచ్ గరికిపాటి వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ సనకా వెంకట రాజేష్‌బాబు, జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఆర్యవైశ్య కళ్యాణ మండపం వద్ద మహాత్మాగాంధీ, పొట్టి శ్రీరాముల విగ్రహాలకు పూలమాల వేసి గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు.

స్టాళ్లను తిలకించిన జిల్లా అధికారులు

కోనేరుసెంటర్: జిల్లా పోలీస్ పరేడ్‌గ్రౌండ్‌లో ఆదివారం జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, ఎస్పీ ఆర్.గంగాధర్ రావు, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మతో కలిసి తిలకించారు. ఉద్యానవనశాఖ ప్రథమ బహుమతి పొందగా, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా), విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమ శాఖలు ద్వితీయ, తృతీయ బహుమతులు పొందాయి. జిల్లా కలెక్టర్ ఆయా శాఖలకు ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు అందజేశారు. మిగిలిన శాఖలకు ప్రోత్సాహక బహుమతులు అందించారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ, జిల్లా వ్యవసాయ, పశుసంవర్ధక, వైద్య ఆరోగ్య, మహిళాభివృద్ధి శిశు సంక్షేమం, అటవీ, మత్స్య, ఉద్యానవన శాఖలు, ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ సేద్యపు పథకం, ఆంధ్రప్రదేశ్ గృహ నిర్మాణం, ఆంధ్రప్రదేశ్ పట్టణ గృహ నిర్మాణ మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థలు (ఏపీ టిడ్కో), గ్రామ రక్షిత మంచినీటి సరఫరా విభాగం, షెడ్యూల్ తెగల షెడ్యూల్ కులాల వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖలు, విభిన్న ప్రతిభావంతులు హిజ్రాలు వయోవృద్ధుల సంక్షేమం, చేనేత జౌళి, పరిశ్రమల శాఖలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలుపరుస్తున్న వివిధ సంక్షేమ పథకాల వివరాలతో స్టాల్స్‌ను ఏర్పాటు చేశాయి. డీఆర్వో కె. చంద్రశేఖరరావు, బందరు ఆర్డీవో కె.స్వాతి తదితరులు పాల్గొన్నారు.



భారీ జాతీయ జెండాతో ర్యాలీ చేస్తున్న బెల్ ఉద్యోగులు



కోడూరు పోలీస్‌స్టేషన్ వద్ద జాతీయ పతాకానికి సెల్యూట్ చేస్తున్న ఎస్ఐ, సిబ్బంది



మండల పరిషత్ కార్యాలయంలో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపీడీవో అనూహ్య



జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యాలయం వద్ద జెండా ఎగురవేస్తున్న సంస్థ కార్యదర్శి రవి కుమార్



కోడూరు మండల పరిషత్ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణ



మున్సిపల్ కార్యాలయంపై జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న కమిషనర్ గోపాలరావు



కృత్తివెన్నులో ఎంపీపీ గరుడప్రసాద్, జెడ్పీటీసీ రత్నకుమారి



నాగాయలంక తహసీల్దార్ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ



వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరిస్తున్న వికాస్



మాజీ సైనిక ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో...



దేశభక్తి నేతల చిత్రపటాల ఫ్లెక్సీని ప్రదర్శిస్తున్న విద్యార్థులు

నిరుద్యోగ భృతి కాగితాలకే పరిమితం

ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు పరుచూరి రాజేంద్రబాబు

చల్లపల్లి(అవనిగడ్డ): ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నిరుద్యోగ భృతి, మెగా డీఎస్సీ కాగితాలకే పరిమితమైందని అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు పరుచూరి రాజేంద్రబాబు విమర్శించారు. ఏఐవైఎఫ్ కృష్ణా జిల్లా 26వ మహాసభ స్థానిక చంద్ర రాజేశ్వరరావు వికాస కేంద్రంలో ఆదివారం జరిగింది. సంఘం జిల్లా కన్వీనర్ లంక నాగమల్లేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన సభలో రాజేంద్రబాబు మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడు నెలలు అయినా నిరుద్యోగులకు ఇచ్చిన హామీల్లో ఒక్కటి కూడా అమలు కాలేదని ఎద్దేవా చేశారు. నిరుద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చేలా ఏఐవైఎఫ్ పోరాడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు సిద్దాబత్తుల వాసు , పెనుమత్స సురేంద్రతో పాటు పలు ప్రాంతాల నుంచి వచ్చిన నాయకులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న గిత్తలు



ఘంటసాల: గణతంత్ర దినోత్సవం సందర్భంగా మచిలీపట్నం పరేడ్ గ్రౌండ్లో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిబిరంలో ఘంటసాల గ్రామానికి చెందిన చైతన్య ప్రియ డెయిరీ ఫామ్ యజమాని రావి సుధాకర్, సుజాత దంపతులకు చెందిన గిత్తలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ గిత్తల జతను జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ స్వయంగా పరిశీలించి సుధాకర్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ప్రదర్శనకు వచ్చిన సుధాకర్ కుమార్తెలు చైతన్య ప్రియ, మేఘన ప్రియలకు పశు పోషణ పై ఉన్న ఆసక్తికి ముగ్దులైన కలెక్టర్ వారికి పెన్నులు బహుమతిగా ఇచ్చి ఆశీస్సులు అందించారు. కార్యక్రమంలో జేడీ చిన నరసింహులు, డీడీ నాగభూషణబాబు, డాక్టర్ పిన్నమనేని మనోజ్ పాల్గొన్నారు.

డ్రగ్గిస్టుల ఆధ్వర్యంలో రక్తదానం

మచిలీపట్నంటౌన్: ఆలిండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ సంఘాన్ని స్థాపించి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జిల్లా కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. పట్టాభి రెడ్‌క్రాస్ సంస్థ బ్లడ్‌బ్యాంక్‌లో అసోసియేషన్‌కు చెందిన 18 మంది నాయకులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా 788 జిల్లాల్లో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయాలని సంఘ నాయకులు నిర్ణయించారన్నారు. దీనిలో భాగంగానే తమ అసోసియేషన్ ఆధ్వర్యంలో రక్తదానం శిబిరం ద్వారా ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. అసోసియేషన్ నాయకులు బృందావనం నారాయణభట్, తోట శ్రీనివాస్, ఉదయగిరి సురేష్, మాదిరెడ్డి అంజిబాబు, పోలిశెట్టి ప్రసాదు, కె.అశోక్, విజయ్ సాయి కుమార్, తమ్మన రామ్మోహనరావు, తదితరులు పాల్గొన్నారు. పట్టాభి రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంక్ వైద్యాధికారి డి.హనుమంతయ్య, సిబ్బంది రక్తాన్ని సేకరించారు.

ఆర్ఐ రవికిరణ్‌కు కలెక్టర్, ఎస్పీ అభినందనలు



కోనేరుసెంటర్:జిల్లా పోలీస్ పరేడ్‌గ్రౌండ్‌లో ఆదివారం నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో ఆర్ఐ వై.రవికిరణ్‌కు అత్యుత్తమ పురస్కారం లభించింది. ఏఆర్ విభాగంలో ఆయన అందించిన సేవలను గుర్తించిన ప్రభుత్వం పోలీస్ ఆంత్రిక్ సురక్షా సేవా పతకంను ప్రకటించి సత్కరించింది. ఈ పతకాన్ని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు చేతులమీదుగా ఆర్ఐ రవికిరణ్ అందుకున్నారు. సేవా పతకాన్ని అందుకున్న రవికిరణ్‌ను కలెక్టర్, ఎస్పీలతో పాటు జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పల్నాడు, ఈస్ట్ గోదావరి జిల్లాల్లోని నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో సేవలు అందించినందుకు గాను 2023 వ సంవత్సరానికి కృష్ణా జిల్లా ఆర్ఐ వై. రవి కిరణ్‌కు ఆంత్రిక్ సురక్షా సేవా పతకం లభించిందని వెల్లడించారు. అంతటి గౌరవాన్ని కృష్ణాజిల్లా తరఫున రవికిరణ్ పొందటం గర్వకారణమన్నారు.

కలెక్టరేట్‌లో లిఫ్ట్ ఏర్పాటు



లిఫ్ట్‌ను ప్రారంభించిన కలెక్టర్ డీకే బాలాజీ

చిలకలపూడి(మచిలీపట్నం): కలెక్టరేట్‌లో నూతనంగా మొదటి అంతస్తుకు వెళ్లేందుకు లిఫ్ట్‌ను ఏర్పాటు చేశారు. ఈ లిఫ్ట్‌ను కలెక్టర్ బాలాజీ ఆదివారం ప్రారంభించారు. కలెక్టర్ చాంబర్‌కు వెళ్లేందుకు కలెక్టర్‌తో పాటు వృద్ధులు, వికలాంగులు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఈ లిఫ్ట్ సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు. దీని ద్వారా కలెక్టర్ చాంబర్‌కు వెళ్లేందుకు మెట్లు ఎక్కకుండా వెళ్లే వెసులుబాటు కల్పించారు. ఈ కార్యక్రమంలో జేసీ గీతాంజలి శర్మ, డీఆర్వో కె చంద్రశేఖరరావు, పంచాయతీరాజ్ ఎస్ఈ రమణారావు తదితరులు పాల్గొన్నారు.